ప్రజాశక్తి

గురువారం 28 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

'నిమజ్జన' వేడుకల్లో విషాదం

- విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి
- మృతుల్లో బాలుడు కూడా..

శ్రీను (ఫైల్)

ఫణింద్రకుమార్ (ఫైల్)

ప్రజాశక్తి-కురిచేడు

వినాయకుడి విగ్రహ నిమజ్జన వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌తో ఒక బాలుడితో సహా ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటన బుధవారం మండలంలోని పొట్లపాడు గ్రామంలో జరిగింది. పొట్లపాడు గ్రామంలో ఓ కాలనీలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం పొట్లపాడు నుంచి దొనకొండకు వెళ్లే దారిలో ఉన్న మరస వాగులో నిమజ్జనానికి ట్రాక్టర్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్‌పై ఇనుప పైపులతో విగ్రహ అలంకరణ చేయగా, ఆ దారిలో ఉన్న విద్యుత్ మెయిన్ లైన్‌కు ట్రాక్టర్‌కి అమర్చి ఉన్న ఐరన్ పైపు తగలడంతో విద్యుత్ ప్రసరించింది. విషయం గమనించిన కొందరు ట్రాక్టర్ నుంచి పక్కకు దూకగా.. అందులో కూర్చొని ఉన్న చమిడిశెట్టి శ్రీను(35), పడకండ్ల శ్రీ లక్ష్మీ నాగేంద్ర ఫణింద్ర కుమార్(13) విద్యుత్ షాక్‌కు గురయ్యారు. స్థానికులు ఇద్దరినీ వినుకొండ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించగా డాక్టర్లు ఇద్దరినీ పరీక్షించి.. మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతి చెందిన చమిడిశెట్టి శ్రీనుకి ఇద్దరు సంతానం. ఫణింద్రకుమార్ పొట్లపాడులో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఇద్దరి మృతదేహాలకు వినుకొండ ప్రభుత్వ హాస్పిటల్‌లో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కురిచేడు ఎస్ఐ దేవకుమార్ తెలిపారు.

వైసిపిలో భారీ మార్పులు.?

- ఉమ్మడి ప్రకాశంలో ఆ దిశగా కసరత్తులు
- అద్దంకి బరిలో తెరపైకి పారిశ్రామిక వేత్త హనిమిరెడ్డి
- దర్శి నుంచి బూచేపల్లికి అధిష్టానం దాదాపుగా గ్రీన్‌సిగ్నల్
- పగ్గాలు అప్పగించినా.. తన అనుచరులపై వేటుతో బాలినేని అసంతృప్తి
- అధిష్టానం వద్ద వాడివేడి భేటీలు..
- అభ్యర్థుల మార్పులపై చర్చోపచర్చలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పాలకపక్ష రాజకీయం వాడివేడిగా మారింది. ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బాలినేనికి పగ్గాలు అప్పగించాక ఆయన పార్టీని బలో పేతం దిశగా బలమైన అభ్యర్థులను బరిలో దిం పేందుకు కసరత్తు చేపట్టారు. పార్టీ కోఆర్డి నేటర్ విజయసాయిరెడ్డి ఒంగోలు వచ్చి రెండు రోజుల పాటు సమీక్షలు నిర్వహించారు. పార్టీలో పరిస్థితి ఎలా ఉందో గుర్తించారు. కళ్లా రా చూశారు. అంతిమంగా బాలినేనికి పగ్గాలు అప్పగించి

వెళ్లారు. బాలినేని అన్నీ తానై ముందుకు సాగే క్రమంలో కొన్ని అవాంతరాలు, అయోమయ పరిస్థితులు ఎదురవుతున్నాయి.

ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిల ఒత్తిళ్ల, ఫిర్యాదులతో ఇద్దరు బాలినేని అనుచరులపై వేటు వేయడం ఆయనకు మింగుడు పడటం లేదు. ఈ ప్రక్రియ అంతా పార్టీలో గందరగోళ పరిస్థితులను కలిగిస్తున్నాయి. మంగళవారం నాడు పార్టీ ఎమ్మెల్యేలతో సిఎం జగన్ సమీక్ష అనంతరం కొన్ని భేటీలు జరిగాయి. ఇవన్నీ టిక్కెట్ల ఖరారుపైనే సాగాయి. పార్టీలో పూర్తిగా పట్టు సాధించే దిశగా బాలినేని తనదైన వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ఐప్యాక్ టీముల సర్వేలు, నివేదికల ఆధారంగా ఎవరికి టిక్కెట్లు ఇవ్వాలో.. ఎవరికి ఇవ్వకూడదనే అంశం కూడా చర్చలోకి వచ్చింది. వైసిపిలో ఇప్పుడు ఈ పరిణామాలే హాట్‌టాపిక్‌గా మారాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పుడు అద్దంకి, పర్చూరు, దర్శి ▶ 2లో

పర్చూరులో ఇన్‌ఛార్జి మార్పు తప్పదా.?

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గంలో వైసిపి తరపున అక్కడ టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరి సాంబశివరావును ఢీకొట్టగల అభ్యర్థి కోసం వైసిపి అధిష్టానం మరోసారి అన్వేషణ చేపట్టినట్లు తెలుస్తోంది. గతేడాది డిసెంబరు వరకు అక్కడ వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్న రావి రామనాథంబాబును తప్పించిన పార్టీ అధినేత జగన్ ఈ స్థానం నుంచి కాపు సామాజికవర్గానికి చెందిన వారిని అభ్యర్థిగా నిలపాలని భావించి.. ఏరికోరి చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను పర్చూరు ఇన్‌ఛార్జిగా నియమించారు. పర్చూరు వెళ్ళేందుకు ఆమంచి పలు షరతులు విధించినప్పటికీ పార్టీ అధిష్టానం అన్నింటికీ అంగీకరించి ఇన్‌ఛార్జిగా పంపడం జరిగింది. పర్చూరు వైసిపిలో ఉన్న అన్ని వర్గాల వారినీ కలుపుకొని వెళ్లి పార్టీ ▶ 2లో

గుండెపోటుతో జవాన్ మృతి

- పల్లెకోనలో విషాదఛాయలు
- స్వగ్రామానికి చేరిన మృతదేహం
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

మెయిన్ 5లో ▲

గోపరాజు (ఫైల్)

మార్టూరులో యుటిఎఫ్ జాతాలో పాల్గొన్న నాయకులు, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

4లో ▲

వైసిపికి ప్రజలే గుణపాఠం చెబుతారు..

నన్నపనేని రాజకుమారి

మెయిన్ 5లో ▲

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

దేశ భవిష్యత్‌ను నిర్ణయించే నాయకులుగా యువత ఎదగాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దేశ భవిష్యత్తును నిర్ణయించే గొప్ప పౌరులు, నాయకులుగా యువత రాణించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవాలు బుధవారం స్థానిక బాపట్లలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగాయి. ముందుగా వివేకానంద స్వామి చిత్రపటానికి పుష్పమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిని వెలిగించి యువజనోత్సవాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం నత్యాలు, కూచిపూడి, ఏకపాత్రాభినయం, గీతాలాపాన వంటి విభిన్న రంగాలలో పోటీలను నిర్వహించారు. యువతకు సమాజంపై అవగాహన ఉండాలని, మన చుట్టూ ఉండే పేదల అవసరాలను గుర్తించి వారిని ఆదుకునే స్థాయిలోకి ఎదగాలన్నారు. విద్యార్థి దశలో పాఠాలు వినడమే కాకుండా సమాజంలో పరిస్థితులను అవగతం చేసుకోవాలన్నారు. సమాజంలో జరిగే మార్పులను గుర్తిస్తూ నిరంతరం విద్యార్థిగా నేర్చుకున్నప్పుడే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. తన జీవితంలో బ్యాంకు పి.ఓ. ఉద్యోగం సాధించడమే తొలి లక్ష్యం అనుకున్నానని, అలాగే 20 సంవత్సరాలకే ఉద్యోగంలో చేరానని వివరించారు. తదుపరి ఉన్నత ఉద్యోగం సాధించాలనే మరో లక్ష్యంతో సివిల్స్ పరీక్ష రాసి జిల్లా కలెక్టర్‌గా మీ ముందు నిలిచానని తన అనుభవాలను పంచుకున్నారు. యువత ఎనిమిది గంటలు చదవాలని, మరో ఎనిమిది గంటలు మీ కిష్టమైన క్రీడలు, లేదా వివిధ రంగాలలో నైపుణ్యాలను వద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ, స్టెప్ సి.ఇ.ఓ. ఎస్.పల్లవి మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలు వెలికితీయడమే లక్ష్యమన్నారు. యువజనోత్సవాలలో వివిధ విభాగాలలో నిర్వహిస్తున్న పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర స్థాయికి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన అభ్యర్థులను జాతీయస్థాయి పోటీలకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు ఆర్.ఐ.ఓ. జుబేల్, డిప్యూటి ఆర్ఐఓ కె.ఆంజనేయులు, డి.ఇ.ఓ రామారావు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించాల్సిందే..

- ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం..
- స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన మానుకోవాలి
- ధర్నాలో వామపక్షాల డిమాండ్

కలెక్టరేట్ వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ భారాలు వేసి ప్రజల నడ్డిని ప్రభుత్వం విరుస్తోందని, ఈ భారాలను వెంటనే తగ్గించాల్సిందేనని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వామపక్షాలు బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారని, ఎస్‌సి, ఎస్‌టిలకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని, అదానీ వంటి కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని దుయ్యబట్టారు. 2000 సంవత్సరంలో వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడారని ముగ్గురు కార్యకర్తలు ప్రాణాలర్పించారన్నారు. ప్రజలు తిరస్కరించిన ప్రపంచ బ్యాంకు సంస్కరణలను నేడు కేంద్ర ప్రభుత్వం పేరుతో రాష్ట్ర సర్కార్ అమలు చేస్తోందన్నారు. భవిష్యత్తులో విద్యుత్ రంగం పూర్తిగా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి వెళుతుందని, ఛార్జీలు మరింతగా భారం కానున్నాయని తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ▶ 2లో

వైసిపిలో భారీ మార్పులు.?

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో మార్పులు.. చేర్పులు దిశగా అడుగులు పడుతున్నాయి. పర్చూరులో ప్రస్తుతం ఉన్న ఇన్‌ఛార్జిని మార్చే యోచనతో బాలినేనితో పాటు విజయసాయిరెడ్డి కూడా అక్కడున్న పరిస్థితులపై ఆరా తీస్తున్నట్లు చర్చ సాగుతోంది. జడ్పీటీసీ భర్త భవనం శ్రీనివాసరెడ్డిని పార్టీ నుంచి సస్పండ్ చేయించడంలో ఇన్‌ఛార్జి పాత్ర ఉంది. దీనిపై బాలినేని గుర్రుగా ఉన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తేయాలని బాలినేని కూడా సిఎం జగన్‌కు స్పష్టంగా చెప్పారు. దీనిపై సిఎం కూడా సానుకూలంగా స్పందించారని సమాచారం. ఇక అద్దంకి బరిలోకి కొత్త వ్యక్తి, పారిశ్రామిక వేత్త హనిమిరెడ్డి పేరు ముందుకు వచ్చింది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తనకు సన్నిహితుడుగా ఉన్న హనిమిరెడ్డిని ఇక్కడ పోటీ చేయించాలనే ఆలోచనలో ఉన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కావడంతో ముందు కొంత వెనుకాముందు ఆలోచించినా బాలినేని కూడా ఇక్కడ టిక్కెట్టు విషయంపై మౌనంగా ఉన్నారని చెబుతున్నారు. ఎమ్మెల్యే గొట్టిపాటి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఆయనకు కళ్లెం వేయాలంటే అభ్యర్థిని మార్చాలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు కొద్ది రోజులుగా ప్రచారం ఉంది. ఈ మార్పులకు కారణాలను కూడా చూపుతున్నారు. ప్రస్తుతం అద్దంకి ఇన్‌ఛార్జిపై పార్టీలో అసమ్మతితో పాటు కొన్ని ఆర్థికపరమైన ఆరోపణలను కూడా పరిగణలోకి తీసుకున్నారని వినికిడి. ఈ కారణాలను చూసి వైవి స్వయంగా సిఎం వద్ద హనిమిరెడ్డి పేరును ప్రస్తావించి ప్రతిపాదించారని సమాచారం. దర్శి విషయానికి వస్తే అక్కడ సిట్టింగ్‌కు టిక్కెట్టుపై ఆశల్లేవు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేరు దాదాపుగా ఖరారైనట్లే. ఆయనకు అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. జిల్లా నేత బాలినేని కూడా బూచేపల్లికే సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. బూచేపల్లి కూడా టిక్కెట్టుపై గట్టి ధీమాతోనే నియోజకవర్గంలో క్రియాశీలకంగా తిరుగుతున్నారు. సంతనూతలపాడు, కనిగిరి, గిద్దలూరు స్థానాలపైనా స్పష్టత రాలేదు. తర్జనభర్జన పడుతున్నారు. సిట్టింగుల్లోనూ గందరగోళం నెలకొంది. టిక్కెట్ల విషయంలో జిల్లా నేతల అంచనాలు, ఆలోచనలు ఒకలా ఉంటే సిఎం జగన్ ఆలోచన, అంచనాలు మరోలా ఉన్నట్లు విదితమవుతోంది. ఇక బాలినేని కూడా తన పాత్ర, బాధ్యతలపై సిఎం జగన్ వద్దే తేల్చుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఇస్తే పూర్తి బాధ్యతలు ఇవ్వాలి? పగ్గాలు అప్పగించామని చెప్పాక తనకు తెలియకుండా తన అనుచరులపై వేటు వేయడం ఏమిటనే కోణంలో సిఎం జగన్ వద్ద తన అభిప్రాయాన్ని గట్టిగా వెల్లడించారని చెబుతున్నారు. జిల్లానేతల పాత్ర ఏమిటి? కోఆర్డినేటర్ పాత్ర ఏమిటి? అనేదానిపై ఇపుడు స్పష్టత లేక ప్రతి విషయానికీ సిఎం జగన్‌ను కలిసి గోడు వినిపించుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి.

పర్చూరు ఇన్‌ఛార్జి మార్పు తప్పదా.?

(మొదటిపేజీ తరువాయి)

బలోపేతం కోసం కృషి చేయాల్సిన అమంచి ఆ విషయంలో విఫలమయ్యారని వైసిపి చేసిన సర్వేల్లో వెల్లడయినట్లు తెలిసింది. అక్కడ పార్టీలో ఉన్న పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు ఆమంచి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ వచ్చారు.కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా పర్చూరులో పార్టీ పరిస్థితి తయారైంది. దీంతో పాటు ఆమంచి ప్రస్తుతం పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్నప్పటికీ ఎన్నికల నాటికి చీరాల నుంచే పోటీ చేస్తారని.. అందుకు అనుగుణంగా ఆయన పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పర్చూరులో వైసిపి ఇటీవల జరిపిన సర్వేల్లో ఆమంచి అభ్యర్థి అయితే గెలుపు కష్టం అని వెల్లడయినట్లు చెబుతున్నారు. దీంతో వైసిపి అధిష్టానం కాపు సామాజిక వర్గం నుంచి ధీటైన అభ్యర్థి కోసం అన్వేషణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. గతంలో ఒకసారి పర్చూరు ఇన్‌ఛార్జిగా పరిశీలనకు వచ్చిన ఒంగోలు రవిప్రియ మాల్ అధినేత కంది రవిశంకర్, బాపట్లకు చెందిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్, చీరాల నుంచి గతంలో వైసిపి తరఫున పోటీ చేసిన యడం బాలాజీల పేర్లు పరిశీలనలోకి వచ్చినట్లు తెలుస్తోంది. పర్చూరు నుంచి ఆమంచి పోటీ కష్టమని వెల్లడవుతున్న క్రమంలో కాపు సామాజిక వర్గం నుంచి ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వగల అభ్యర్థిని కొద్ది రోజుల్లో పర్చూరు వైసిపి అభ్యర్థిగా ప్రకటిస్తారని తెలుస్తోంది.

ప్రభుత్వ భూమి కబ్జా

- ఆక్రమిత స్థలంలో అక్రమ కట్టడం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఖరీదైన ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉంది. ఆక్రమిస్తే ఎవరు అడ్డొస్తారులే అనుకున్నాడో రాజకీయ పలుకుబడి కలిగిన ఓ నాయకుడు. ఆక్రమించాలనే ఆలోచన వచ్చిందే తడవుగా ఆచరణలో పెట్టాడు... ఆ స్థలాన్ని స్వాహా చేశాడు.! ఆక్రమిత స్థలంలో కట్టడాలు కూడా ప్రారంభించాడు.

అదే స్థలంపై మరొకరి కన్ను పడటంతో వివాదం తలెత్తింది. ఈ ఆక్రమణ విషయం అక్కడ వివాదంతో వెలుగులోకి వచ్చింది. ఆక్రమిత స్థలం ఖరీదు రూ. 50 లక్షలు ఉంటుందని అంచనా.

మార్కాపురం పట్టణానికి సమీపంలో ఇందిరమ్మ కాలనీ ఏర్పడింది. మొదటి విడతలో 1500 మందికి ఇళ్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఆ కాలనీలో 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆ కాలనీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది. ఆ కాలనీకి సంబంధించిన సామాజిక అవసరాల కోసం సర్వే నెంబరు 28/2లో కొంత భూ భాగాన్ని ఎవరికీ పట్టాలు ఇవ్వకుండా ఖాళీగా ఉంచారు. ఆ కాలనీ చుట్టూ రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. భూముల ధరలు పెరిగాయి. సామాజిక అవసరాల కోసం వదిలిన భూమిని అదే కాలనీలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి 460 చదరపుగజాలకు పైగా స్థలాన్ని ఆక్రమించాడు. అందులో రేకుల షెడ్డు నిర్మించాడు. ఆ భూమికి విలువ పెరగడంతో సమీపంలో ఉంటున్న మరో వ్యక్తి నీ ఒక్కడివే ఆక్రమిస్తే సరిపోతుందా అని అడ్డం తిరిగాడు. అందులో తనకు వాటా కావాలని గొడవకు దిగాడు. గొడవ కాస్తా మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ వరకు చేరింది. ఆక్రమణ విషయం వెలుగులోకి వచ్చింది. ఆక్రమిత స్థలంలో ప్రభుత్వం ఆ కాలనీకి సంబంధించి ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వైద్యశాల వ నిర్మించాల్సి ఉంది. సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద కూడా వదిలిన స్థలంలో పార్కు, ఇతరత్రా అవసరాల కోసం కట్టడాలు చేపట్టాల్సి ఉంది. ఈ కొద్దిపాటి స్థలం సామాజిక అవసరాలకు లేకుండాపోతే భవిష్యత్ అవసరాలు ఎలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. రెవెన్యూ అధికారులు స్పందించి సామాజిక అవసరాల కోసం ఖాళీగా ఉంచిన స్థలాన్ని కాపాడాలని ఆ కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ కట్టడం

మృతుల కుటుంబాలను అదుకుంటాం

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రజాశక్తి-కురిచేడు

మండల పరిధిలోని పొట్లపాడు గ్రామంలో వినాయక విగ్రహం నిమజ్జన సందర్భంగా విద్యుత్ షాక్‌తో మృతిచెందిన మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని విధా లుగా ఆదుకుంటామని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వేణుగోపాల్ బుధవారం పమార్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నాయకులు బెల్లం చంద్రశేఖర్ రావు, సచివాలయ మండల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ గంగయ్య, మేరువ పిచ్చిరెడ్డి, దర్శి నాయకులు కుమ్మిత అంజిరెడ్డి, మిల్లర్ బుజ్జి ఉన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామార్శిస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి పరామర్శ

దర్శి : దర్శి మండలం దేవరం గ్రామ సర్పంచి సుసన్న ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు. అందులో భాగంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ సుసన్న భర్త కొర్నేలును బుధవారం పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-పొదిలి

నగర పంచాయతీ కార్మికులకు హెల్త్ అలవెన్స్‌తో కలిపి పూర్తి వేతనం చెల్లించాలని కోరుతూ అక్టోబర్ 2 నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పొదిలి కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. పొదిలి నగర పంచాయతీ కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీగా ఏర్పడి 33 నెలలు పూర్తి అయినా నేటికి హెల్త్ అలవెన్స్‌తో కలిపి పూర్తి జీతం ఇవ్వడం లేదన్నారు. ఈ విషయాన్ని అనేక పర్యాయాలు నగర పంచాయతీ కమిషనర్, అదికారులు దష్టికి తీసుకెళ్లినా నేటికి సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈనెల 20న పొదిలిలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 25 నాటికి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినా అమలుకు నోచలేదన్నారు. ప్రతి కార్మికుడు నెలకు రూ.7 వేలు నష్టపోతున్నట్లు తెలిపారు. ధర్నాలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నగర పంచాయతీ కార్మికులు డి.సుబ్బయ్య, కెవి.నరసింహం, బి.కోటేశ్వరావు, పి.నాగేంద్రం, ఆర్.చిన్నమ్మి, సి హెచ్. అంజమ్మ, ఎం.శాంతమ్మ, ఇ.ప్రభావతి, డి.పోలేరమ్మ, బి.విజయమ్మ, వై.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

విద్యుత్ భారాలు తగ్గించాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

వేసవి గడిచినా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని, ప్రతినెలా చార్జీలు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేసిందదన్నారు. ఛార్జీల పెంపు, ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, విద్యుత్ సుంకం, ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, అదనపు డిపాజిట్లు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొట్టే విధానం ఆపాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సిపిఐ(ఎంఎల్) లలిత కుమారి, సిపిఐ(ఎంఎల్) డెమోక్రసీ నాయకులు హనుమంతరావు మాట్లాడుతూ విద్యుత్ మీటర్లు రైతులు, వినియోగదారుల పాలిట ఉరితాళ్ళుగా మారనున్నాయన్నారు. ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రీపెయిడ్ విధానం ప్రవేశపెడుతున్నారని, స్మార్ట్ మీటర్లకు అయ్యే వేలాది రూపాయలు వినియోగదారులే భరించాల్సి వస్తోందన్నారు. రాత్రిపూట వినియోగించుకునే విద్యుత్‌కు అదనపు బిల్లులు వేసే ప్రమాదకర విధానం తెస్తున్నారని, కేంద్రం విద్యుత్ చట్టానికి సవరణలు, ప్రతిపాదనలు పార్లమెంటు ముందున్నాయన్నారు. విద్యుత్ భారాలపై రాబోయే రోజుల్లో ప్రజలు ఉద్యమాలు ఉధతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ధర్నాకు సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ నాయకులు పివి.చౌదరి అధ్యక్షత వహించారు. ధర్నా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, బి.రఘురామ్, కె.రమాదేవి, వి.బాలకోటయ్య, సిపిఐ నాయకులు ఎస్‌డి సర్దార్ కొత్తకోట వెంకటేశ్వర్లు,, సిపిఐ(ఎంఎల్) నాయకులు ఎంఎస్ సాయి, న్యూ డెమోక్రసీ నాయకులు కోడూరి నాంచార్లు, ఎన్.నాగరాజు, సుబాబుల్, జామాయిల్ రైతు సంఘం నాయకులు కె.వీరారెడ్డి, వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ప్రయాణికులకు మెరుగైన వసతులు : ఈడీ

పొదిలి : పొదిలి ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణి లకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని నెల్లూరు జోనల్ ఇడి ఆదాం సాహెబ్ ఆదేశించారు. పొదిలి ఆర్‌టిసి డిపోను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆదాం సాహెబ్ మాట్లా డుతూ ఆర్‌టిసి అభివద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బస్టాండ్‌లోని దుకాణాల్లో ఎంఆర్‌పి ధరలకంటే ఎక్కువకు విక్రయిస్తే వారి చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అనంతరం మరుగు దొడ్లను తనిఖీ చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలుకు పొదిలి నుంచి ఒక్క ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు కూడా లేక పోవడంపై ఆరా తీశారు. గతంలో పొదిలి–ఒంగోలు మెరుపు ఫాస్ట్ సర్వీసులను తిప్పినట్లు సిబ్బంది తెలిపారు. ఈ విష యాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రీజనల్ మేనేజర్ సుధాకర్, స్థానిక డిఎం జె.సుందర్ రావు, సిఐ, ఎస్‌టిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ 454/2022

నేరెడ్ల శ్రీనివాసరెడ్డి ..... వాది

వర్సెస్

బండి కొండరెడ్డి ......ప్రతివాది

ప్రతివాది చిరునామా:

ప్రతివాది/ బండి కొండరెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి,
వయస్సు సుమారు 60సం॥లు,
హిందూ, వ్యాపారం, నివాసం ఎం.పి.చెరువు,
బేస్తవారిపేట పోస్టు& మండలం
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29వ తేదీ సెప్టెంబర్ నెల 2023సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది:27.09.2023

శ్రీ షేక్.యాసిన్‌బాషా
వాది తరపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

పేకాటరాయళ్లను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ శివయ్య

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కర్లపాలెం

కర్లపాలెం మండలం దమన్నవారిపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో పేకాట స్థావరంపై ఎస్ఐ శివయ్య మెరుపు దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద 20,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మిలాద్-ఉన్-నబి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మహ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మార్కాపురం ముస్లిం యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు, న్యాయవాది సయ్యద్ జావీద్ అన్వర్ బుధవారం ఒక ప్రకకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాద్–ఉన్–నబి పర్వదిన సందర్భంగా గురువారం రాత్రి ఇషా నమాజ్ అనంతరం స్థానిక జామియా మసీదులో మహాప్రవక్త హజరత్ ముహమ్మద్ సల్లే ల్లా హు అలే హి వ సల్లం వారి జీవిత చరిత్రపై ఉపన్యాసం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురంకు చెందిన ముఫ్తి తలహ ఖాసిమి హాజర్యెయి ప్రవక్త సీరత్ పై ప్రసంగిస్తారని తెలిపారు.. కావున మార్కాపురం పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు అందరూ తప్పక హాజరుకావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వృద్ధులకు అన్నదానం చేస్తున్న దాతలు

అన్నదానం

ప్రజాశక్తి-దరిశి

స్థానిక కురిచేడు రోడ్డులోని షిర్డిసాయిబాబా వృద్ధాశ్రయంలో వృద్ధులకు ముండ్లమూరు మండలం వేముల గ్రామానికి చెందిన మోతుకూరి శేషారావు కుమార్తెలు ప్రణవి, నాగసాయి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని ఎపి ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్‌బాబు అన్నారు. మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు ఆయన టెస్టులు చేసి అక్టోబర్ 1న జరిగే మెడికల్ క్యాంపులకు ప్రతి ఒక్కరిని తీసుకువచ్చి వారికి నాణ్యమైన వైద్యం అందించాలని, మెడికల్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని ఆయన ఏఎన్ఎం సిహెచ్ఓ ఆశ వర్కర్లకు సూచించారు.

జిల్లాలో నూతన పోలింగ్ కేంద్రాలు

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల సౌలభ్యం కోసం బాపట్ల జిల్లాలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పలు కేంద్రాలను మార్పు చేశామని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రకటించారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా, పోలింగ్ కేంద్రాల మార్పులపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రాంతాలు, పేర్ల మార్పులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి ఆమోదం లభించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1,507 పోలింగ్ కేంద్రాలు ఉండగా, శిథిలావస్థలోని భవనాల నుంచి 54 కేంద్రాలను ఒకే ప్రాంతంలోని పక్కనేవున్న భవనాలకు మార్చామన్నారు. అలాగే 99 పోలింగ్ కేంద్రాల పేర్లను మార్పు చేశామని తెలిపారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పౌరుల కొరకు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అద్దంకి నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు, రేపల్లె నియోజకవర్గంలో ఒకటి నూతనంగా ఏర్పాటు చేశామన్నారు దీంతో జిల్లాలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 1,510కి చేరిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లికార్జునరావు, బి ఎస్ పి నుంచి కోటేశ్వరరావు, బి జె పి నుంచి రామకష్ణ, సిపిఎమ్ గంగయ్య, కాంగ్రెస్ పార్టీ డి.రవి, టిడిపి ఏ.సురేష్ బాబు, వైసీపీ నాయకులు ఏ.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు రుణాలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రభుత్వం అర్హులైన స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్ రుణాలు మంజూరు చేస్తుందని డిఆర్‌డిఎ వైఎస్ఆర్‌కెపి ఏరియా కో ఆర్డినేటర్ లక్ష్మిరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఎం వెంకటయ్య అధ్యక్షతన మండల మహిళ సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో పని చేస్తున్న సిబ్బంది, స్వయం సహాయక సంఘాల పొదుపు గ్రూపులకు ఇచ్చిన స్త్రీనిది, ఉన్నతి, సిఐఎఫ్ తదితర రుణాలు క్రమంగా తప్పకుండా నెల నెలా చెల్లించేలా వారికి అవగాహన కల్పించాన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య

మాట్లాడుతున్న ఏసీ లక్ష్మిరెడ్డి

లీడర్లు సంతోషమ్మ, సత్యవతి, సిసి నాగయ్య, అకౌటెంట్ మాధవి, గ్రామ సంఘాల లీడర్లు, విఒఎలు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రయాణీకుడు బస్సులోనే మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

గుండెపోటుతో వ్యక్తి ఆర్టీసీ బస్సులోనే మతి చెందిన సంఘటన మేదరమెట్లలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం నాగులుప్పలపాడు మండలం కండ్లగుంట గ్రామానికి చెందిన అద్దంకి ప్రసాదరావు(48) హాస్పటల్‌కు వైద్య నిమిత్తం విజయవాడ వెళ్తూ మేదరమెట్లలో బస్సు ఎక్కాడు. మేదరమెట్లలోని దర్గా సెంటర్ వద్దకు వెళ్లేసరికి ఎక్కువగా గుండె నొప్పి రావడంతో డ్రైవర్ బస్సు ఆపగా హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళటానికి అతనిని బస్సు నుంచి కిందకి దించే సమయంలో ప్రసాదరావు మృతిచెందాడు. 108 సిబ్బంది వచ్చి అతను మతి చెందినట్లు ధవీకరించారు. చికిత్స కోసం విజయవాడ బయలుదేరినట్లు వారి బంధువులు తెలిపారు. మతుడు చనిపోవడంతో కుటుంబీకులకు విషయం తెలియజేసి మేదరమెట్ల పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు మతదేహాన్ని తరలించారు.

గుండెపోటుతో మృతిచెందిన ప్రసాదరావు

పెట్టుబడులు తగ్గించే దిశగా ఆలోచన చేయాలి

అవంతి ఫీడ్స్ సదస్సులో పలువురు వక్తలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆక్వా సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు గడించే దిశగా ఆక్వా రైతులు కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో అవంతి ఫీడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆక్వా సాగుపై నూతన మెళుకువలపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ముఖ్య అతిథులుగా హాజరైన వియత్నాంకు చెందిన సైంటిస్ట్ డాక్టర్ లోక్ ట్రాన్స్, ఫ్రాన్స్ కు చెందిన స్టీఫెన్ రాలైట్, అవంతి ఫీడ్స్ సీనియర్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ పరేష్ కుమార్ శెట్టి, టెక్నికల్ జనరల్ మేనేజర్ ఎస్ మహంతి, రీజియన్ మేనేజర్ గోపాలకష్ణ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సదస్సులో స్టీఫెన్ రా లైట్ మాట్లాడుతూ ఆక్వా సాగు ప్రపంచవ్యాప్తంగా సంక్షోభంలో ఉందని, 30 శాతం దిగుబడులు తగ్గాయన్నారు. సరైన ధర లేక రైతులు కొంత ఇబ్బందులు గురవుతున్నారని, ఇటువంటి సమయంలో వర్షాలు, వరదలు, అధిక ఉష్ణోగ్రతలు వంటివి అదుపు చేయడంలో మన చేతుల్లో లేదన్నారు. రైతులు ప్రధానంగా పెట్టుబడిలు తగ్గించుకునే దిశగా అడుగులు వేయాలన్నారు. నాణ్యమైన సీడ్స్, ఉత్తమమైన యాజమాన్యం

సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

ద్వారా కొంతమేర తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందవచ్చని సూచించారు. రైతులు తక్కువ సీడ్స్ వేయటం ద్వారా ఎక్కువ దిగుబడి సాధించవచ్చున్నారు. తద్వారా లాభాలు కూడా ఎక్కువ గడించే అవకాశం ఉందన్నారు. పరేష్ కుమార్ శెట్టి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆక్వా కు డిమాండ్ తగ్గిందని, దేశం నుండి ఎగుమతులు కూడా గణనీయంగా తగ్గాయన్నారు. ఈ ఏడాది వియత్నం వంటి దేశాలలో ఆక్వా దిగుబడులు తగ్గిన కారణంగా దేశీయ ఆక్వాకు మంచి ధర వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనంలో ఉంచుకొని నాణ్యమైన ఆక్వా ను దిగుబడి చేయాలన్నారు. మెహందీ మాట్లాడుతూ ఈ ఏడాది నుండి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఆహ్వానితులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ఆటో బోల్తా పడి ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కొండపి

పాల ఆటో బోల్తాపడి ముగ్గురికి గాయాలు పాలైన సంఘటన కొండపి మండలంలోని పెదకండ్లగుంట శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా వాసులైన మాదవ, ప్రమీల, మరియదాసు ముగ్గురు కలిసి కొండపి మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో తన బందువులు ఇంటికి దిశదిన కార్యక్రమానికి వస్తున్నారు. కొండపి వచ్చేసరికి జాళ్లపాలెం వైపు వెలుతున్న పాలు ఆటో ముగ్గురు ఎక్కారు. పెదకండ్లగుంట చివారు ఉన్న మలుపు వద్ద అదుపు తప్పి బొల్లాపడింది. దీంతో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారిలో మాధవకు భుజం దగ్గర ఎముక విరిగింది, ప్రమీల, మరియదాసుకు తలకు గాయాలు పాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్న వారు 108కి సమాచారం అందించారు. 108 వాహనంలో కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స చేశారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

మూర్చ రావడంతో మృతి చెందిన మున్న

పాకలలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామంలోని సిపి ఆక్వా కల్చర్ పరిసర ప్రాంతంలో వ్యక్తి మతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. చేత్తిస్‌గడ్ రాష్ట్రానికి చెందిన మున్న(36) అనే వ్యక్తి కూలి పనుల నిమిత్తం సెంట్రింగ్ పని చేసుకునేందుకు కందుకూరుకు వచ్చాడు. ఆరోగ్యం బాగాలేదని రెండు రోజుల నుంచి ఇంటి దగ్గరే ఉంటుండగా బుధవారం పాకల గ్రామానికి వచ్చి ఆ ప్రాంతంలో తిరుగుతుండగా మూర్చ రావడంతో అక్కడే పడిపోయి మతి చెందినట్లు నిర్ధారించారు. ఆ ప్రాంతంలో మూర్చ వచ్చినప్పుడు ఎవరూ లేనందువలన ఇలా జరిగి ఉంటుందని పోలీసులు తెలిపారు. ఎస్సై టి.శ్రీరామ్ ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని తెలియజేశారు. కందుకూరు పనులకు ఇతనితో పాటు మరో నలుగురు కూడా వచ్చారని వారి ద్వారా సమాచారం తెలిపినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తీవ్రంగా గాయపడిన రవణమ్మ

గేదెలు కాసే మహిళపై దాడి

రూ. 2 లక్షల విలువైన బంగారం దోపిడి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గేదెలు కాసే మహిళపై గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న రూ.2లక్షలు విలువైన బంగారాన్ని దొచుకొని పరారైన సంఘటన యర్రగొండపాలెం పట్టణంలో బుధవారం జరిగింది. బంధువుల కథనం ప్రకారం.. యర్రగొండపాలెం పట్టణంలోని అయ్యప్పనగర్‌లో నివాసముంటున్న 50 సంవత్సరాల వయస్సు గల పి రవణమ్మ ప్రతిరోజూ ఆమెకు ఉన్న గేదెలను వినుకొండ రోడ్డులోని ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లి మేపుకొని సాయంత్రానికి ఇంటికి వచ్చేది. ఇదే క్రమంలో బుధవారం తన గేదెలను తోలుకొని మేపుకునేందుకు వెళ్లింది. ఆమె మెడలో రూ.2లక్షల విలువ కలిగిన బంగారు నాంతాడును గమనించిన అగంతకుడు ఆమెను తీవ్రంగా గాయపరిచి బంగారు నాంతాడుతో ఉడాయించాడు. ఆమెకు భుజం ఎముక విరిగింది. ముఖమంతా వాసింది. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. ఎస్సై జి.కోటయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గడప గడపకు కార్యక్రమంలో ఎంపి మోపిదేవి వెంకటరమణ

సమస్యల పరిష్కారానికే గడపగడపకూ..

ప్రజాశక్తి - చెరుకుపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని రూపొందించినట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండలంలోని కనగాల గ్రామంలో బుధవారం గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం బజార్లలో ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందించేందుకు అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి లబ్ధిచేకురుస్తున్నామని అన్నారు. తమను మరల తిరిగి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షుడు పైనం ఏడుకొండలరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కౌతరపు గణేశ్వర శ్రీనివాస్ పాల్గొన్నారు.

కారంచేడులో స్వచ్ఛతేహి ర్యాలి నిర్వహిస్తున్న అధికారులు

స్వచ్ఛతే హీ సేవా ర్యాలీ

ప్రజాశక్తి- కారంచేడు : గ్రామంలో స్వచ్ఛతే హీ సేవ ర్యాలీ బుధవారం నిర్వహించారు. మండలం ప్రత్యేక అధికారి కె విరామారావు, ఈఓఆర్‌డి ఆర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామాన్ని చెత్త, మల, మూత్ర రహిత గ్రామంగా చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. 3వ సచివాలయంలో జరుగు తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల ప్రత్యే క అధికారి కెవి రామారావు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు.

కరణం వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న కొండ్రు బాజ్జి

కరణంకు కృతజ్ఞతలు తెలిపిన బాజ్జీ

ప్రజశక్తి - చీరాల : వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు చీరాల మునిసిపాలిటీ అధ్యక్షులుగా తనను నియమించిన సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కరణం వెంకటేష్ బాబును బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కొండ్రు బాజ్జి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కోలా శివ, తలకాయల సుధీర్, బొల్లపల్లి అనిల్, జంగా ప్రేమ్, వాసిమల్ల రత్నం, పులిపాటి బూషణం, బట్టు పోతు రాజు పాల్గొన్నారు.

ఆల్టాస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చీరాల : విజయవాడలో జరిగిన వైఎస్సార్ మెమోరియల్ కుంగ్ ఫు, కరాటే ఛాంపి యన్షిప్ పోటీలలో చీరాల ఆల్టాస్ ఇంటర్నే షనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు స్కూల్ ఏవో విజయకుమార్ బుధవారం తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు 13మంది పోటీలో పాల్గొనగా 8మంది బంగారు పతకాలు, 5గురు సిల్వర్ పతకాలు సాధించారని తెలిపారు. గెలుపొందిన విజేతలకు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఏపీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ ఎం విష్ణు చేతుల మీదగా బహుమతులు అందు కోవడం స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన కోచ్ రాజేష్‌ను ఆల్టాస్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

బాపట్లలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

అద్దంకిలో బైక్ ర్యాలి నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మార్టూరులో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొని, పాత పెన్షన్ విధానాన్ని సాధించు కుందామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. సత్యసాయి జిల్లాలో ప్రారంభమైన యుటిఎఫ్ స్వర్ణోత్సవ జాత బుధవారం బాపట్ల చేరిన సందర్భంగా యుటీఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటీశ్వరరావు, వై భాస్కరరావు, రత్నరాజు ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతోందని అన్నారు. దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత యుటిఎఫ్‌పై ఉందన్నారు. రాష్ట్రంలో 44వేల ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయని, కేవలం 19వేల పాఠశాలల్లో నామమా త్రంగానే విద్యార్థులు చేరారని అన్నారు. ఇదే విధానం కొనసాగితే రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు సమూలంగా మూతపడే అవకాశాలు ఉన్నాయన్నారు. అవసాన దశలో ఉన్న ప్రభుత్వ విద్యకు తిరిగి ఊపిరి పోయాల్సిన బధ్యత యూటీఎఫ్ పై ఉందన్నారు. పెన్షన్ విధానంపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి లోప భూయిష్టంగా ఉందన్నారు. గ్యారెంటెడ్ పెన్షన్ విధానం (జిపిఎస్) పేరుతో గ్యారంటీ లేని దుర్మార్గమైన పెన్షన్ ప్రకటిస్తుందన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అక్టోబర్1 తరువాత ప్రభుత్వ పాఠశాలలకు యుటిఎఫ్ ప్రాణ ప్రతిష్ట చేసే దిశగా కార్యాచరణ రూపొంది స్తుందన్నారు. యుటిఎఫ్ జాతకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివా సరావు, జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

అద్దంకి : యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ 50 సంవత్సరాల జాతాలో భాగంగా బుధవారం యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు గోరంట్ల లక్ష్మీనారాయణ ఎగురవేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, వెంకటరత్నం, దాచూరు రామిరెడ్డి చేసిన సేవలను, త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పూనాటి హరిబాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం బాబురావు, అద్దంకి నాయకులు ఎస్‌కె మస్తాన్‌వలి, ఇట్టా రామారావు, బి పూర్ణచంద్రరావు, పంగులూరు నాయకులు టీవీ నరసింహారావు, ఎస్‌వి దుర్గాప్రసాద్, ఆర్ శ్రీనివాసరావు, బి రవిచంద్ర, కొరిశపాడు నాయకులు బొనిగల శ్రీనివాసరావు, దామ రామాంజనేయులు, సోమేపల్లి హనుమంతరావు, ఎం సర్వేశ్వరరావు, గంగాధర్, పి బ్రహ్మం, ముండ్లమూరు నాయకులు ధారా శ్రీనివాసరావు, గోగుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు అన్నారు. అక్టోబర్ 1న విజయవాడ సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాల జాతా ఒంగోలు నుండి అద్దంకి మీదుగా బుధవారం మార్టూరుకి చేరుకుంది. జాతాకు ఘనస్వాగతం పలికారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం నుండి జడ్పీ హైస్కూల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హై స్కూల్ సమీపంలో యూటీఎఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కందిమళ్ల రవిబాబు, పాలపర్తి రామాంజనేయులు, సంతమాగులూరు, బల్లికురవ, యద్దనపూడి, మార్టూరు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నిజాంపట్నం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య కోరారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ పోస్టర్‌ను యుటిఎఫ్ మండల అధ్యక్షులు డి హరిబాబు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ 1న స్వర్ణోత్సవ సభ విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతుందని అన్నారు. సభకు మండలంలోని ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యుటీఎఫ్ మండల కోశాధికారి కె రాజేష్, జిల్లా కౌన్సిలర్స్ బివి రమణ, ఎండి హుస్సేన్, పి సుబ్బారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తాం : కలెక్టర్

◆ జగనన్న గృహ నిర్మాణాలపై హర్షం ◆ అర్జీలను వెంటనే పరిష్కరించాలి ◆ 'జగనన్నకు చెబుదాం' స్పందనలో కలెక్టర్ పి రంజిత్‌బాషా

ప్రజశక్తి - చీరాల

మండలంలో అర్హులైన వారందరికీ ఇంటి స్థల పట్టాలు మంజూరు చేస్తామని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్ ఆవరణలోని ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో మండల స్థాయి జగన న్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఇంటి స్థలాల కోసం అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. భూసేకరణ చేపట్టి ప్రజలకు త్వరలో ఇంటి పట్టాలు ఇస్తామన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న చెబుదాం స్పందన కార్యక్రమంలో

పేటిఎం మిషన్ అందజేస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణమూర్తి

అర్జీలు పరిష్కరించడంలో చీరాల మండలం ముందు ఉందన్నారు. అర్జీలు గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయ సంఘాల మహిళాలకు పేటిఎం మిషన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్య లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరించడంలో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అర్హత కలిగిన లబ్ధి దారులుకు సంక్షేమ పదకాలు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ బాబు, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్‌డిఓ సరోజిని, డిపిఓ రాంబాబు, డ్వామా పిడి శంకర్ నాయక్ , డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమం తరావు, మత్స్య శాఖ జెడి సురేష్, కమిషనర్ రామచం ద్రారెడ్డి, తహసీల్దార్ జె ప్రభాకరరావు పాల్గొన్నారు.

తీరాన్ని ఆహ్లాదకరంగా మార్చేందుకు కృషి : భవానీప్రసాద్

ప్రజాశక్తి - చీరాల

సముద్ర తీరంలో పర్యటకులకు మౌళిక వసతులను కల్పించి తీరప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందని బీచ్ రిసార్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ డాక్టర్ భవానీ ప్రసాద్ అన్నారు. వరల్డ్ టూరిజం డే సందర్భంగా రామాపురంలోని ప్లామ్ కోస్ట్ రిసార్ట్‌లో బుధవారం టూరిజం డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పర్యాటకులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, డ్రస్ చేంజింగ్ రూంలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అసోసియేషన్ తీర్మానం చేసిందని అన్నారు. ప్రభుత్వం అసోసియేషన్ ఏర్పాట్లకు అన్ని రకాల

టూరిజం డే సందర్భంగా కేక్ తినిపిస్తున్న డాక్టర్ భవానీప్రసాద్

అనుమతులను ఇవ్వాలని కోరారు. సముద్ర తీరానికి వచ్చే పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆహ్లాదంగా అభివృద్ధి చేస్తామన్నారు. తీరప్రాంతం నిత్యం పరిశు భ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా తీరంలో ఏర్పాట్లు చేస్తామన్నారు. పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ పాటికే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రామాపురం, వాడరేవు ప్రాంతాల్లో సముద్ర తీరానికి రవాణా సౌకర్యం, రోడ్లు అభివృద్ధి అవుతున్నట్లు తెలిపారు. బద్రతా ఏర్పాట్లు కూడా పోలీసు, మెరైన్ అధికారులు తీసుకున్నట్లు తెలిపారు. నంతరం కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వీరభద్రరావు, ట్రెజరీ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కావూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నిబద్ధతగల కమ్యూనిస్టుగా.. సీనియర్ జర్నలిస్టుగా.. సామాన్య ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం అంకితభావంతో కషి చేసిన వ్యక్తి కావూరి సుబ్బారావు అని సిపిఎం రాష్ట్ర నాయకులు వై.సిద్ధయ్య పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయుడు కావూరి సుబ్బారావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఒంగోలు సత్యనారాయణపురం లోని వారి ఇంటి వద్ద సంతాప సభ బుధవారం నిర్వహించారు. సభకు ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. అభివద్ధి కమిటీ, డైఫీ యువజన సంఘంలో పనిచేసేటప్పుడు కావూరి సుబ్బారావు నగరంలోని సమస్యలను వెలుగులోకి తెచ్చి.. పరిష్కారానికి కషి చేసేవారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ పీర్లమాన్యం భూ పోరాటం సమయంలో సుబ్బారావు రాసిన వార్తలు అసెంబ్లీలో కూడా చర్చలోకి వచ్చాయని గుర్తుచేశారు. సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ కావూరి సుబ్బారావు చివరివరకూ తను నమ్మిన సిద్ధాంతం కోసం అంకితభావంతో నిలబడ్డారని చెప్పారు. కరోనా కబళించి మనందరికీ దూర మయ్యారని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజాశక్తి బ్యూరో ఎస్‌వి. బ్రహ్మం మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్టోరీలుగా మల్చడంలో.. నిజాన్ని నిర్భయంగా వార్తలు రాయడంలో నేటి జర్నలిస్టులు కావూరిని రోల్‌మోడల్‌గా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట భీష్మాచారి, టి. భక్తసింగ్‌రాజు, బత్తుల ముసలారెడ్డి, జి.ఆదిలక్ష్మి, కష్ణారెడ్డి, డాక్టర్ మాలకొండయ్య, పాపని సుబ్బారావు తదితరులు పాల్గొని కావూరి సుబ్బారావుకు నివాళులర్పించారు.

పేదలకు అన్నదానం

సీనియర్ జర్నలిస్టు కావూరి సుబ్బారావు తతీయ వర్ధంతి పురస్కరించు కొని శివం ఫౌండేషన్ నిత్య అన్నదానం ద్వారా ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు ఎస్‌వి .బ్రహ్మం మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా

నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు సిద్ధయ్య

ఉద్యమకారుడిగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్న కావూరి సుబ్బారావు నిబద్ధతగల పాత్రికే యుడన్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన కావూరి సుబ్బారావు మరణం కుటుంబానికి, జర్నలిజానికి లోటన్నారు. కార్యక్రమంలో పి9 ఎమ్‌డి పోలినేని కిరణ్, సీనియర్ జర్నలిస్టు నూకతోటి శరత్‌బాబు, నగర అభివద్ధి కమిటీ కార్యదర్శి టి.భక్త సింగ్‌రాజు. సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, ,శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-కంభం రూరల్

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నుంచి కందులపురం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ సభ నిర్వహించారు. ఈసభలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వం కార్మికులు సంక్షేమ పథకాలు అందజేయడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులతో వ్యక్తి చాకిరీ చేయిస్తుందన్నారు. కంభం

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

సర్పంచి బోడేయ్య, కందులాపురం రజిని మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికులు ప్రమాదాలతో కూడుకున్న పనులు చేసుంటారని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు తమ పిల్లలను చక్కగా చదివించుకోవాలన్నారు. కంభం ఉపసర్పంచి ఖాసిం మాట్లాడుతూ పనులు చేసే దగ్గర చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు కార్యాలయంలో కూర్చొని పరిష్కరించు కోవాలన్నారు. అందుకు తమ వైపు నుంచి పూర్తి సహాయ సహకారాలు. సలహాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవులయ్య. సిఐటియు నాయకులు టి.తిరుపతిరావు, టి.దానం, భవనిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ ఖాజావలి, కోశాధికారి జెర్మియా, గౌరవాధ్యక్షుడు నాసర్ వలి, మహబూబ్ బాషా, భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సిఐటియు నాయకులు భవనిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు : టిడిపి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అక్రమ కేసులకు భయపడేది లేదని, వైసిపి ప్రభుత్వ అక్రమాలపై ధర్మ పోరాటం కొనసాగిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి అధ్వర్యంలోరిలే నిరాహర దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ 16 నెలలు పాటు జైలు శిక్ష అనుభవించిన జగన్మోహన్‌రెడ్డి తనపై ఉన్న చెడ్డ పేరును తుడుచుకోవడానికి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర పరిపాటిగా అభివద్ధిని గాలికొదిలేసి ప్రతిపక్షాలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేయాలని కుట్రలు చేయడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలవుతారన్నారు. ఈ దీక్షా శిబిరానికి మహిళలు మద్దతు తెలిపి దీక్షల్లో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళాఅధ్యక్షురాలు రమణమ్మ, మహిళా నాయకులు అంకమ్మ, వెంకటమ్మ, పోలమ్మ, సుబ్బులు, నాగలక్ష్మి, ధనలక్ష్మి, అడివమ్మ, రాములమ్మ, అంకమ్మ, పోలమ్మ, ఆదిలక్ష్మి, కరుణ, నాగలక్ష్మి, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

గిద్దలూరు : వైసిపి పాలకులు నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచుకున్నారని టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ 15వ రోజూ బుధవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షల్లో రాచర్ల మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. వారికి అశోక్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం చేస్తామని తండ్రి పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో అరాచక పాలన చేస్తున్నారని తెలిపారు. ఇదేమని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెడుతూ అరాచక పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకి మద్దతుగా అశోక్ రెడ్డి, టిడిపి నాయకులు పోస్ట్ కార్డులు పంపారు.ఈ కార్యక్రమంలో రాచర్ల మండల టిడిపి అధ్యక్షుడు కటికే యోగానంద్, గిద్దలూరు జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, నల్లబోతుల రమాదేవి, దప్పిలి కాశిరెడ్డి, బత్తిని రాజశేఖర్, మాదా రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. పొదిలి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ స్థానిక టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కక్ష సాధింపు ధోరణితో ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్, డాక్టర్ స్వర్ణ గీత, పొదిలి ఎంసి మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, టిడిపి నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, మోరబోయిన బాబూరావు, ముల్లా ఖుర్దూస్, కాటూరి శ్రీను, దివ్వెల మురళి, జ్యోతిమల్లికార్జున, నరసింహారావు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మార్కాపురం :** వైసిపి అధికారం లోకి వచ్చిన తరువాత వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని టిడిపి మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జి, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షల్లో టిడిపి రెడ్డి సామాజకవర్గీయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తో ప్రజల్లో తిరుగుబాటు మొదలవుతోందన్నారు. ప్రశ్నించే వారందరినీ జైలుకు పంపాలని సిఎం జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అందులో భాగమే చంద్రబాబు అరెస్ట్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు గొలమారి నాసర్‌రెడ్డి, నాయకులు నూనె శివారెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆషిక్

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు చంద్రయ్యనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మహ్మద్ ఆషిక్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్యనగర్‌లో నివసించే నిరుపేదలకు దుప్పట్లు, బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్టు ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యుడు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ తండ్రి ఆయూబ్ బాటలో కుమారుడు ఆషిక్ నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు నబీ కరీంఖాన్, అడ్వకేట్ షేక్ కరిముల్లా, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్, రియాజ్. నవాజ్, దండే కళ్యాణ్, బాషా, ఢాకా హనుమారెడ్డి, కిరణ్, చరణ్, రమేష్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26,27 తేదీల్లో నియోజక వర్గ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతిరెడ్డి తెలిపారు. అండర్ -14 విభాగంలో డి.సాజియా, నూర్జహాన్, బి.ఇంద్రాణి, జె. శివమహాలక్ష్మి, జె. గోవర్ధన్, వి. స్టెయిన్, అండర్ -17 విభాగంలో బివి. శైలజ, పివి. నక్షత్ర జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, నారాయణరెడ్డి, తరంగిణి, మాధవి, సిఆర్‌పి శివశంకర్ రెడ్డి, యోగ ఉపాధ్యాయుడు బాబూరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై సమావేశం

ప్రజాశక్తి - కంభం రూరల్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ప్రసాద్ బాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షపై సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిపి చేగిరెడ్డి తులసమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొత్తపల్లి జ్యోతి, ఐఒఆర్‌డి కె. విజయలక్ష్మి పాల్గొన్నారు.

భవ్యశ్రీ హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, వేణుగోపాలపురం గ్రామంలో వడ్డెర సామాజికి వర్గానికి చెందిన మైనర్ బాలిక టి.భవ్యశ్రీని దారుణంగా హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తహశీల్దారు సీతారామయ్యకు గిద్దలూరుకు చెందిన వడ్డెర సామాజిక వర్గీయులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం అధ్యక్షుడు మల్లెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ బాలికను అతిదారుణంగా హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ప్రసాదు, మద్దిలేటి, నాగరాజు పాల్గొన్నారు

వరిలో యాజమాన్య పద్ధతులు వివరిస్తున్న విజయనిర్మల

యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి - చెరుకుపల్లి (అమర్తలూరు)

ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించుకొని అధికారులు సూచించిన మోతాదులో ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడులతోపాటు తక్కువ పెట్టుబడితో ఆదాయం పొందవచ్చని బాపట్ల జిల్లా వనరుల కేంద్రం ఉపసంచాలకులు విజయనిర్మల సూచించారు. మండలంలోని గోవాడ గ్రామంలో రైతులకు వరిపైరులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ పద్ధతుల గురించి బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు వాడే ఎరువులు, పురుగు మందులు, సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం, పంట నమోదు పద్ధతి, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సురేఖ దేవి, అధికారులు లక్ష్మీ, ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి పాల్గొన్నారు.

తాశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న బాధితులు

ఇంటి పట్టాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - అద్దంకి

ఎస్‌టిలు నివాసం ఉంటున్న స్థలాలకి పట్టాలు మంజూరు చేయాలని తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని సింగరకొండపాలెం గ్రామానికి చెందిన యానాదులు సింగరకొండ పరిసర ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా నివాసముంటున్న స్థలానికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తంగరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా గుడిసెలేసుకొని యానాదులు నివాసం ఉంటున్నారని తెలిపారు. గతంలో కొంతమందికి అదే ప్రాంతంలో పట్టాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. కొందరికి పొసిషన్ చూపించి పట్టాలు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు అధికారులు వారికి నోటీసులు ఇవ్వడం శోచనీయమని అన్నారు. వందల ఎకరాలు ఆక్రమించుకొని అనుభవిస్తున్న పెద్దలను వదిలేసి గుడిసెల్లో జీవిస్తున్న పేదలకు నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎస్‌టి కాలనీ మహిళలు కొమరగిరి ప్రమీల, కొజ్జా లక్ష్మి, పొన్నూరు పోలమ్మ పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న సుబేదార్

పర్యావరణాన్ని కాపాడాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి క్యాడెట్స్ దేశ స్వతంత్రం కోసం అమరులైన స్వాతంత్ర సమరయోధులకు దేశ రక్షణ కోసం అమరులైన వీర సైనికులకు నివాళ లర్పించారు. వారికి జ్ఞాపకార్థం ఎన్‌సిసి సుబేదార్ లక్ష్మణ్ సింగ్ ఎన్సిసి క్యాడెట్లకు మొక్కలు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం అనేది అజాదికా అమృత మహోత్సవం ముగింపులో భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటి వాటిని పోషిస్తే పర్యావరణ సమతుల్యమవుతుందని సుబేదార్ లక్ష్మణ్‌సింగ్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి కేర్ టేకర్ బండారు అనిల్ కుమార్, పిఇటి వసంత రఘుబాబు, కంబాలపాటి నరసయ్య పాల్గొన్నారు.

బాబుకు మద్దతుగా కొనసాగుతున్న టీడీపీ దీక్షలు

చుండూరు దీక్షల్లో ఆనందబాబు

రేపల్లెలో మత్స్యకారుల నిరసన దీక్షలు

చీరాలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సజ్జ

ప్రజాశక్తి -రేపల్లె

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలు 14వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు మత్స్యకారులు దీక్షల్లో పాల్గొన్నారు. నిజాంపట్నం, కొత్తపాలెం, మొల్లగుంట, అడవులదీవి, లంకేవానిదిబ్బ, పెనుమూడి గ్రామాల నుండి మత్స్యకారులు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. నాటు పడవ, చేపలు పట్టే వలలను శిబిరం వద్దకు తీసుకుని వచ్చి వినూత్నంగా చంద్రబాబుకు మద్దత్తు తెలిపారు. పడవలో నిలబడి చేతిలోని వల విసురుతూ అవినీతికి పాల్పడుతున్న తిమింగలాలు మత్స్యకార వలలో చిక్కే రోజులు త్వరలోనే ఉన్నాయని నినాదాలు చేశారు. మత్స్యకారుల గీతాలు అలరించాయి. టీడీపీ రాష్ట్ర మత్స్యకార నాయకులు పంతాని మురళీ ధరరావు మాట్లాడారు. దీక్షల్లో కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, దండు ప్రోలు వెంకటేశ్వరరావు, పి సాయి, బొమ్మిడి రామకృష్ణ, టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్, వై ధర్మతేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక టిడిపి కార్యాలయంలో పర్చూరు ఎఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అధ్యర్యంలో నిరసన దీక్షలు బుధవారంతో 19వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో పాతూరి ఆదిలక్ష్మీ సాయి, రామచంద్ర రావు, బొడావులశివ, బోయిన శ్రీను, గాంధీ, ఈసల్, పేర్ని ఆంజనే యులు, అనంతమ్మ, పోతిని హైమవతి, కోడూరి చింపిరమ్మ, రాజ్యలక్ష్మి, విజయ, పార్వతి, యార్లగడ్డ పద్మావతి, కొల్లా భాస్కరరావు, కాలేషావలి, విలేకరి శ్రీను, జాలయ్య, వీరయ్య, నాయుడమ్మ, విరంజ నేయలు, కొత్త మాసు లక్ష్మి పాల్గొన్నారు.

బాపట్ల : చంద్రబాబు అక్రమ అరెస్టుకి నిరసనగా టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. క్రిస్టియన్ సెల్ నాయకులు సంఘీభావం ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

భట్టిప్రోలు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారం చుండూరు మండలం వేటపాలెంలో కొనసాగాయి. ఈ శిబిరంలో మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన కొన సాగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి పూర్తి మెజారిటీతో అధికారానికి వస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పైనేను మురళీ కృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్ విజయ బాబు, సుబ్బారావు, సాయి బాబా, శేషుబాబు పాల్గొన్నారు.

చీరాల : రాజకీయ కక్షతోనే చంద్రబాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని పొన్నూరు మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణంలోని కామధేను కాంప్లెక్స్ లో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు.

యువకుడి సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - పంగులూరు

చంద్రబాబుకు మద్దతుగా కదిరికి చెందిన 22సంవత్సరాల తాతం సతీష్ సైకిల్ యాత్ర చేపట్టాడు. అంతపురం జిల్లా గాండ్లపెంట మండలం వంకవోలుపల్లి గ్రామానికి చెందిన తాతం సతీష్ చంద్రబాబుకు మద్దతుగా కదిరి నుండి రాజమండ్రికి సైకిల్ సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపాడు. మార్గమధ్యలో ముప్పవరం వద్ద బుధవారం "ప్రజాశక్తి"తో మాట్లాడారు. గత రెండు రోజులుగా సాగుతున్న తన ప్రయాణంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అండగా నిలిచారని అన్నారు. పోలీసుల నుంచి ఎటువంటి హాని లేకపోవడంతో ప్రయాణం సాఫీగా సాగుతుందని చెప్పాడు. శనివారానికల్లా రాజమండ్రి చేరతానని తెలిపారు. త్వరలోనే చంద్రబాబు నిర్దోషిగా బయటికి రావాలని ఆకాంక్షించారు.

సైకిల్ యాత్ర చేస్తున్న సతీష్

సమావేశం బాయ్‌కాట్ చేసిన టిడిపి కౌన్సిలర్లు

కౌన్సిల్ బాయ్‌కాట్

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహ కరించాల్సిన అవసరం ఉందని పురపాలక సంఘ ఛైర్ పర్సన్ ఎస్తేరమ్మ అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సాధారణ సమావేశం ఛైర్పర్సన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. అజెండాలోని 32అంశాలను కౌన్సిలర్లు చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి కౌన్సిలర్లు బాయ్‌కాట్ చేశారు. పట్టణంలోని వివిధ కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలపై చర్చించారు. సమావేశంలో కమిషనర్ బి శ్రీనివాసులు, వైసిపి కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-1 అసిస్టెంట్ కమాండెంట్‌గా ప్రియకీర్తన

ప్రజాశక్తి - చీరాల

హైదరాబాదులో శిక్షణ తీసుకుంటానని తన నిర్ణయాన్ని తల్లి దండ్రులకు చెప్పింది. ఇద్దరూ ఆడ పిల్లలని అధైర్య పడకుండా ఆ తల్లి దండ్రులు తమ కుమార్తె నిర్ణయాన్ని ఆమోదించారు. ఉద్యోగాన్వే షణలో భాగంగా శిక్షణ కోసం హైదరాబాదుకు పంపించారు. 2022లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డు నిర్వహించిన సెంట్రల్ ఆర్మ్ పోలీసు ఫోర్స్ (సిఎపిఎఫ్) పరీక్షకు హాజరయ్యింది. మొక్కవోని దీక్షతో రేయింబవుళ్ళ కష్టపడి చదివిన ఆమె పరీక్షలో ఉత్తీర్ణురాలైంది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో ఆల్ ఇండియా 33వ ర్యాంకు సాధించింది. మహిళా విభాగంలో 3వ ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఇటీవల విడుదల చేసిన ఉద్యోగార్థుల కేటాయింపులో ప్రియకీర్తన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) లో గెజిటెడ్ గ్రూప్-1 అసిస్టెంట్ కమాండెంట్ (డిఎస్పీ హోదా) ఉద్యోగం సాధించింది. పురుషులతో సమానంగా అన్ని రంగాలలో స్త్రీలు ఉంటున్నారని ప్రియకీర్తన ఎంతో వినమ్రంగా చెబుతుంది. పోలీసు ఫోర్స్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తన కర్తవ్యాన్ని ఎంతో నిబద్ధతతో నిజాయితీతో నిర్వహిస్తానని తెలిపారు. తన విజయంలో తల్లి దండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా కష్టపడి చదివితే ఉద్యోగం చాలా సులువుగా సంపాదించవచ్చునని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం సాధించిన ప్రియకీర్తనకు తల్లి దండ్రులతో పాటుతోటి సహచరులు, బంధు, మిత్రులు అభినందించారు.

గ్రూప్1 టాపర్ ప్రియకీర్తన

అక్రమ ఇసుక సీజ్

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని నల్లమోతువారి పాలెంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డే లేకుండా పోయింది. నిత్యం వందల ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిపోతున్నా అడిగే నాథుడే కరువయ్యారు. గతంలో రూ.750 ఉన్న ఇసుక ట్రాక్టర్ ఇప్పుడు రూ.3500 పలుకుతోంది. నెలకు సుమారు రూ.కోటి విలువగల ఇసుక అక్రమంగా తరలిపోతోంది. రాష్ట్రంలో ఇసుక దోపిడీని అరికడతామంటూ వైసిపి చెప్పిన మాటలకే పరిమితమైంది. బుధవారం సెబ్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. 1000టన్నుల ఇసుకను సీజ్ చేసినట్లు సెబ్ బాపట్ల సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ పొట్టిసుబ్బయ్యపాలెంలో బుధవారం స్థానిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి బీపీ షుగర్ యూనియన్ హెచ్ బి పర్సంటేజీ వైద్య పరీక్షలు చేశారు. అవసరం అయిన వారికి వెంటనే మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి లు సుగుణ కుమార్, దేవరపల్లి శిరోరాణి, అనూష, ఎఎన్ఎంలు నాగశాంతి, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం: జాగర్లమూడి

ప్రజాశక్తి - చీరాల

సాధారణంగా మనిషి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులైనప్పుడు పౌష్టికాహారం, మనో ధైర్యంతో సంతోషంగా ముందుకు సాగవచ్చని మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి పేర్కొన్నారు. ఆశారేఖ మహిళా మండలి (సిబివో) అధ్వర్యంలో బుధవారం 25మంది హెచ్ఐవి రోగులకు పౌష్టికాహార సరుకులు తులసి కోటయ్య ఆర్థిక సహకారంతో అందించారు. కార్యక్రమంలో సిబివో అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, సంఘ పిఎం శ్రీనివాసరెడ్డి, పిడి శ్రీనివాసరెడ్డి, సిబివో సభ్యులు, రోగులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న లక్ష్మీపద్మావతి

పంగులూరు : విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, మంచి తెలివితేటలు వచ్చే అవకాశం ఉందని ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ కె శివచెన్నయ్య అన్నారు. మండలంలోని నూజిల్లపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె వీరాంజనేయులు, సిహెచ్ఓ విష్ణువర్ధన్, ఏఎన్ఎం లలిత, ఎంపిహెచ్ఎ సతీష్, జాషువా, పీహెచ్‌సి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యసాగుబడి ఆక్వా రైతులకెంతో మేలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

మత్స్యసాగుబడి కార్యక్రమం ఆక్వా రైతులకు ఎంతో ఉపయోగకరమని ఎఫ్డీఓ పి సాయి సందీప్ తెలిపారు. మండలంలోని అముదాలపల్లిలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్యసాగుబడిలో భాగంగా ఫీడ్ మానేజిమెంట్ గురించి ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు. ఎఫ్డీఓ పి సాయి సందీప్ మాట్లాడుతూ మత్స్య సాగుబడి ద్వారా మత్స్యశాఖ రైతులకు కొత్త విధానాలను ప్రయోగాత్మకంగా అమలు చేసి చూపించడం వల్ల రైతులు ఈ కొత్త విధానాలను పాటించి తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి సాధించుటకు దోహదపడుతుందని

మత్స్య సాగుబడిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చెప్పారు. విఎఫ్ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ మామూలుగా రైతులు చెరువులో రొయ్యలకు రోజుకు మూడు లేదా నాలుగు సార్లు ఫీడ్ ఇస్తారని అన్నారు. దీనికి బదులుగా రోజుకు ఆరు సార్లు ఫీడ్ ఇవ్వడం వల్ల రొయ్య మెటబాలిజం పెరిగి పోషకాలు బాగా అందుతాయని అన్నారు. తద్వారా రొయ్యలు చాలా త్వరగా కౌంట్‌కి వస్తాయని తెలిపారు. కెసీసీ లోన్ల ద్వారా రైతులకు రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు ధన సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఒకవేళ ప్రకృతి విపత్తులు ఏర్పడి రైతుకు నష్టం సంభవిస్తే ఆక్వా ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా రైతుకు పరిహారం అందేలా ఇన్సూరెన్స్ పాలసీ వుందని చెప్పారు. సీజనల్ వ్యాధులు, తదితర మెళుకువలు గురించి వివరించారు. కార్యక్రమంలో టెక్నీషియన్ రాహుల్ ద్రావిడ్, గ్రామ ఆక్వా రైతులు పాల్గొన్నారు.

దళిత నేత పెనుమల సుబ్బారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంటు నేత పెనుమాల సుబ్బారావు మృతి పార్టీకి, దళిత బహుజన ప్రజానీకానికి తీరని లోటని జైభీం భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి, హైకోర్టు న్యాయవాది జడా శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో సుబ్బారావు భౌతిక కాయానికి పూలమాలతో నివాళులర్పించారు. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ స్థాపించిన కొద్దికాలంలోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, తన అనుభవంతో పార్టీ కార్యకర్తలకు మంచి సలహాలు సూచనలు చేస్తున్న పెనుమాల సుబ్బారావు అకాల

సుబ్బారావుకు కుటుంబ సభ్యులకు జడ శ్రావణ్ పరామర్శ

మరణం విచారకరమన్నారు. 40ఏళ్లకు పైబడి దళిత సమాజానికి అంబేద్కర్ అడుగుజాడల్లో పనిచేసిన పెనుమాల సుబ్బారావు కుటుంబానికి ఎప్పుడు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జై భీమ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వై కొండలరావు, గుంటూరు కృష్ణా ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త పరసా సురేష్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దాట్ల లూర్ధు మేరీ, బాపట్ల అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ, బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ బడుగు విజయ్ భరత్, అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల అంబేద్కర్, ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ మాదే సుజాత, రాష్ట్ర నాయకులు చింతా వెంకటేశ్వర్లు, మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్వచ్ఛతాహి కార్యక్రమం గ్రామ గ్రామాన నిర్వహించాలని డిపిఒ దాసరి రాంబాబు అన్నారు. మండలంలోని రామన్నపేట పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో బుధవారం మాట్లాడారు. 15రోజుల నుండి జిల్లాలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 15రకాల పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పనుల పట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నడిపే విధంగా కృషి

పారిశుద్యం పరిశీలిస్తున్న డిపిఒ దాసరి రాంబాబు

చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈనెల 30 నాటికి 15రకాల పనులను మొదటి దశగా పూర్తి చేయాలన్నారు. డ్రైనేజీలు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లి పారిశుధ్యం చేయాలని అన్నారు. తాగునీటి క్లోరింగేషన్ పరిసరాల పరిశుభ్రత అవగాహన ర్యాలీ చేయాలన్నారు. అక్టోబర్ 2న క్లీన్ గాడ్జి ఇండియగా ప్రకటించనున్న నేపథ్యంలో సముద్రతీర ప్రాంతాలలో సైతం సంపూర్ణ పారిశుధ్యం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పంచాయితీ కార్యదర్శి బాలిగ సురేంద్ర పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచి

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంచాయతీలోని 6వ వార్డులో రూ.9లక్షల వ్యయంతో బొడ్డు బుల్లి అబ్బాయి ఇంటి నుండి షకీర్ధన్ ఇంటి వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ రవికిరణ్మయి బుధవారం శంకుస్థాపన చేశారు. పనులను 6వ వార్డు సభ్యులు పెరికల శ్యాంసుందర్రావు చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. గ్రామంలో అవసరాన్ని బట్టి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి తిరుగుదుల ఉదయ భాస్కరి, ఎంపీటీసీ గద్దె సుశీల, నాయకులు చెన్నయ్య, మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.

అనారోగ్యంతో పాస్టర్ దాసరి సుధాకర్‌బాబు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని సూర్యపల్లి పంచాయతీలో గల వేమవరం గ్రామానికి చెందిన పాస్టర్ దాసరి సుధాకర్ బాబు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న వైసీపీ యువజన విభాగం నాయకులు డాక్టర్ మెరుగు కిరణ్ నాగ్ అతని ఇంటికి వెళ్లారు. సుధాకర్ బాబు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుధాకర్ బాబు పాస్టర్ గా గ్రామంలో

పాస్టర్ సుధాకర్‌కు నివాళి

అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎన్నో ఆత్మీయ కూడికలతో ప్రజలను చైతన్యపరిచి భగవంతుని పట్ల నమ్మకం కలిగే విధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కిరణ్ వెంట సూరేపల్లి పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, సర్పంచ్ విజయలక్ష్మి సత్యనారాయణ ఉన్నారు.

వెల్లటూరు పాఠశాలలో మండల ప్రాజెక్టు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండల ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా బుధవారం వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులచే భారతదేశం ఉనికి అక్షాంశాలు, రేఖాంశాలు, కర్కటక రేఖ, శిఖరాలు అనే అంశంపై భారతదేశ పటాన్ని గీసి ప్రాజెక్టు వర్క్ తయారు చేసినట్లు హెచ్‌ఎం కర్ర అరుణ్ కుమారి తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళి మోహన్, ఎస్‌కె సుభాని సహకారంతో భారతదేశం పటాన్ని వివిధ రంగులతో రూపొందించారు. అక్షాంశాలు, రేఖాంశాలను కూడా వివరించటం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టు వర్క్‌ల వలన విద్యార్థులలో సమిష్టి బాధ్యత, స్పృహ

ఉప్పుతో విద్యార్థులు రూపొందించిన భారతదేశం చిత్రపటం

నెలకొంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశాలత, హరిప్రసాద్, శివరామకృష్ణ, ఎస్టేట్ బాబు, కుటుంబరావు ఉన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు పఠాన్ రాజేష్

రాహుల్‌ను విమర్శించే స్థాయి లేదు

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని హైదరాబాద్ వచ్చి పోటీ చేయమని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాంగ్రెస్ బాపట్ల జిల్లా మైనారిటీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. రాహుల్ గాంధీపై ఓవైసీ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మతతత్వ బిజెపి మత్తులోపడి మతిభ్రమించి రాహుల్ పట్ల ఓవైసీ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ మాత్రమే కాదు యావత్ భారతావనిని పరిపాలించే ఓ గొప్ప నాయకుడని అన్నారు. రాహుల్ గాంధీ జోడయాత్ర ప్రారంభించి దేశం మొత్తం తిరిగి ప్రజాదారణ పొందిన వ్యక్తి అని అన్నారు. రాజకీయ జ్ఞానం లేకుండా రాహుల్‌పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని రాజేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దోనేపూడి రవి, బక్కా రోశయ్య, నక్కల రాంబాబు, దండు రేణుక, తాజుద్దీన్, శీలం సాగర్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బై ఎలక్షన్ ఘటనలపై విచారణ

ప్రజాశక్తి - వేటపాలెం

డిపిఒ దాసరి రాంబాబు

మండలంలోని రామన్నపేట ఉప ఎన్నికలలో తలెత్తిన ఘటనలపై జిల్లా అదనపు ఎన్నికల అధికారి బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విచారణ చేశారు. తహశీల్దారు యు అశోకవర్ధన్ రామన్నపేట డిజిటల్ అసిస్టెంట్లను విచారించారు. ఈ విచారణ గురించి డిపిఓ రాంబాబును విలేకరులు వివరణ కోరగా వెల్లడించడానికి నిరాకరించారు. ఆగస్టు 10న రామన్నపేట పంచాయితీ 6, 10 వార్డులకు ఉప ఎన్నికల నామినేషన్ల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ ఘర్షణల అనంతరం ఎన్నికల కమిషనర్, కలెక్టర్‌కు ఎస్‌టికుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదని ఆమంచి వర్గీయులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు నేపథ్యంలో ముగ్గురు ప్రత్యేక అధికారులతో విచారణ కొనసాగుతూ ఉంది.

ఖోఖో పోటీలు ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి ఉదయభాస్కరి

నియోజకవర్గస్థాయి ఖోఖో పోటీలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక డికె జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి కోకో పోటీలు బుధవారం నిర్వహించారు. పోటీలను జడ్పిటిసి తిరివీధుల ఉదయ భాస్కరి ప్రారంభించారు. స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ కన్వీనర్ గోపాలరెడ్డి, ఎంఈఓ పులి లాజర్, దేవరాజులు పర్యవేక్షించారు. పెసలంక పాఠశాల నుండి అండర్ 17 విభాగంలో ఇద్దరు, అండర్ 14 విభాగంలో ఇరువురు బాలురుతోపాటు అండర్ 17 కు అయిదుగురు బాలికలు, అండర్ 14కు ముగ్గురు బాలికలు చొప్పున జిల్లా పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల పిఇటి ఎస్‌కె సుభాని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో రాణించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా మంచి గుర్తింపును పొంది విజయం సాధించాలని ఎంపీపీ డివి లలిత కుమారి ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న రమేష్

ఆశావర్కర్లపై పనిభారం తగ్గించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-పొదిలి

ఆశావర్కర్లపై పని భారాన్ని తగ్గించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఐవి.రాఘవమ్మ అధ్యక్షతన ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ´మేష్ మాట్లాడుతూ సర్వేలు, ఆన్‌లైన్ పేరుతో ఆశావర్కర్లపై తీవ్ర పనిభారం మోపినట్లు తెలిపారు. ఫలితంగా వారు మానసిక ఒత్తిడికి గురవు తున్నార న్నారు. ఇటీవల త్రిపురాంతకం పిహెచ్‌సిలో మరియమ్మ అనే ఆశావర్కర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించినట్లు తెలిపారు. పని ఒత్తిడి కారణంగానే ఆమె మృతిచెందినట్లు తెలిపారు. ఆశా వర్కర్ల చేత వారి పనులు కాకుండా సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల్లో తప్పనిసరిగా ఉండాలని, సంతకాలు చేయాలని ఒత్తిడి చేయటం తగదన్నారు. పనిభారం పెంచిన ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా కల్పించల దేన్నారు. చనిపోయిన, రిటైర్డు అయిన ఆశావర్కర్ల స్థానాల్లో వారి కుటుంబసభ్యులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు ఎం.బాలమ్మ, నాగమ్మ, ఎం.పరిశుద్ధం, సుశీల, రమాదేవి, అరుణ, పద్మ పాల్గొన్నారు.

ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

ప్రజాశక్తి బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం ఇంధనం సర్దుబాటు ఛార్జీలు విద్యుత్ సుంకం చార్జీల పేరుతో ఎడాపెడా చార్జీలు మూత మోగిస్తుందని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకుడు కష్ణమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ వివిధ రూపాల్లో విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లు 2022 పేరుతో తీసుకురానున్న విద్యుత్ సంస్థకు రాష్ట్రం ప్రయోగశాలగా మారింది. 2004కు ముందు టిడిపి ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ ప్రయోగాలు జరిగినట్లు తెలిపారు. నాడు ప్రపంచ బ్యాంకు ఆదేశాలు అమలు చేశారని తెలిపారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆదేశాలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విద్యుత్తు సవరణ బిల్లు వల్ల రాష్ట్రంలో దళితులకు, పేదలకు, రైతులకు, అందుతున్న విద్యుత్ సబ్సిడీలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు. ,వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ మాయమవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ పేదల పెన్నిదని చెప్పుకుంటూనే వారిపై అధిక భారాలు మోపుతున్నారని తెలిపారు. అదాని లాంటి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని తెలిపారు. కార్పొరేట్లకు అనుకూలమైన విద్యుత్ సంస్కరణ విషయంలో మొదటి నుంచి వామ పక్షాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు.. తక్షణమే పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ చార్జీలు పూర్తిగా రద్దు చేయాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని తెలిపారు. నివాస గహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకుడు మద్దివాడ వెంకట్రావు, సిపిఎం జిల్లా నాయకులు ఎన్. బాబూరావు, సిహెచ్. మజుందార్, వసంతరావు, కొండయ్య, ఎన్.కోటేశ్వరావు, టి.సుభాషిణి , కె.శరత్, పి .మనోజ్ , బి. అగస్టీన్, ,వై.భాస్కరరావు ,కె.నాగేశ్వరావు, వెంకటరామయ్య ,నాగరాజు, సత్యనారాయణ, రామస్వామి సుబ్బారావు ,కిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగయ్య

తల్లీబిడ్డ ఆరోగ్యం మాటల్లోనే..

- మూడేళ్లుగా అందని మాతృ వందన యోజన సాయం
- గర్భిణులు, బాలింతల ఎదురు చూపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాత శిశు మరణాల రేటు తగ్గాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతత్వ వందన యోజన (పిఎంఎంవివై)కు బ్రేక్ పడింది. మూడేళ్లుగా నగదు అందడం లేదు. ఈ ఏడాది మార్చి నుంచి రిజిస్ట్రేషన్లు నిలిచాయి. ఇప్పటి వరకు వినియోగించే పిఎంఎంవివై పోర్టల్‌ల్లో మార్పులు చేసి త్వరలో కొత్త యాప్ తీసుకు రాబోతున్నారు. అప్పటి వరకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందే పరిస్థితి లేదు.

గర్భం దాల్చిన సమయంలో..

మహిళ గర్భం దాల్చిన సమయంలో పౌష్టికాహార లోపం ఉంటే ఆ ప్రభావం బిడ్డపై పడుతుంది. బిడ్డకు తొలి ఏడాదిలో పోషకాలు అందకపోతే ఎదుగుదలకు ముప్పు వాటిల్లు తుంది. దీన్ని దష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయి. తల్లీ బిడ్డ ఆరోగ్య భద్రతకు ప్రధానమంత్రి మాత వందన యోజన, జననీ సురక్ష యోజన, పిఎంఎస్ఎంఎ, జననీ సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

రూ.5 వేలు మూడు విడతలు

తొలిసారి గర్భం దాల్చిన మహిళ ఆరోగ్య భద్రతకు రూ.5 వేలు అందించాలన్న సంకల్పంతో ప్రధాన మంత్రి మాత వందన యోజన పథకాన్ని ప్రవేశ పెట్టారు. గర్భిణి ఆరోగ్య కేంద్రం లేదా అంగన్ వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుంటే మొదటి త్రైమాసికంలో రూ. వెయ్యి, ఆరు నెలలు నిండాక పరిశీలన పూర్తయితే రూ.2 వేలు, బిడ్డ పుట్టి ఆరు వారాల టీకాలను సక్రమంగా వేయిస్తే రూ.2 వేలు చొప్పున తల్లి ఖాతాలో జమ చేస్తారు. కరోనా తర్వాత ఈ పథకం రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిపివేశారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 20 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

కాన్పు అయిన మహిళలు

రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే అదనపు సాయం..

ప్రస్తుతం పిఎంఎంవివై పథకంలో మొదటి కాన్పునకు ఆర్థిక సాయం అందిస్తుండగా రెండోసారి గర్భధారణకు ఈ పథకం వర్తించదు. ఇక కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చే యాప్ ద్వారా రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే ఈ పథకం ద్వారా మరోసారి లబ్ధికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొత్త పోర్టల్లో మార్పులు, చేర్పులు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఆలస్యమైనా నిధులు వస్తాయి

డాక్టర్ ఎం.కృష్ణారెడ్డి, ప్రభుత్వ ఏరియా వైద్యశాల, యర్రగొండపాలెం

పిఎంఎంవివై యాప్‌ను ఆధునికీకరిం చేందుకు మార్చి నుంచి తాత్కా లికంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. కొత్త యాప్ అందుబాటులోకి వచ్చింది. అందులో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈమధ్య గర్భిణులుగా నమోదైన వారికి ఆర్థిక సాయం అందుతుంది.

అధికారులు స్పందించాలి

ఎనిబెర అన్నామణి, మర్రివేముల

తొలిసారి కాన్పు పూర్తయి, రెండో కాన్పునకు వచ్చినా మొదటి కాన్పు నగదు నేటి వరకు అందలేదు. మూడు విడతలుగా రూ.5 వేలు ఇస్తా మన్నారు. ఆర్థిక స్థోమత లేని పేదలకు ఇలాంటి పథకాలు ఎంతో ప్రయోజనం. అధికారులు స్పందించాలి.

మాటలే.. చేతల్లో లేదు

.గుమ్మా శాషమ్మ, గొల్లపల్లి

గర్భిణిగా ఉన్నప్పుడు అధికారులు చెప్పిన మాటలు నేడు చేతల్లో కనిపించలేదు. మూడు విడతలుగా రూ.5 వేలు వస్తాయని ఖ్యాంకుఖాతా వివరాలు తీసు కున్నారు. కాన్పు అయినా రూపాయి వచ్చింది లేదు. వైద్యశాలలో ఖర్చులు, పౌష్టికాహారానికి అప్పులు చేయాల్సి వచ్చింది.

షాదీఖానా నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక ఊరచెరువులోని షాదీఖానా మొదటి అంతస్తు నిర్మాణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల నాణ్యతను పరిశీలించారు. నిర్మాణం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కాంట్రాక్టర్‌తో చర్చించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే అన్నీ సదుపాయాలతో షాదీఖానా అందుబాటు లోకి వస్తుందని తెలిపారు.

షాదీఖానా పనులను పరిశీలిస్తున్న కమిషనర్

మార్కెట్‌లో పర్యటన....

కమిషనర్ వెంకటేశ్వరరావు దామోదర సంజీవయ్య కొత్త కూరగాయల మార్కెట్‌లో పర్యటించారు. షాపు అద్దెలు చెల్లించాల్సిన వారితో మాట్లాడారు. అద్దె బకాయిలు ఉన్న వారు వెంటనే 50శాతం బకాయిలను నగరపాలక సంస్థకు చెల్లించాలని కోరారు. కోవిడ్ సమయంలో అద్దె రద్దు విషయం సిడిఎంఎ పరిధిలో ఉందని, ఈలోపు 50శాతం బకాయిలు చెల్లించాలని సూచించారు. కమిషనర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, రెవెన్యూ అధికారి బాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అమ్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

జ్ఞాపకార్థ కూడిక

ఆత్మీయత - అనురాగాల ఆదర్శమూర్తి
ప్రేమాభిమానాల ప్రేమమూర్తి
మా నుండి దూరమై
తొమ్మిదేళ్ళు గడిచినా ...
మీ సేవలు మరువలేము
మీ జ్ఞాపకాలను స్మరిస్తూ ....
కీ.శే. పి.శ్యామల కుమారి
జననం : 20-08-1948 మరణం : 28-09-2014
కుటుంబ సభ్యులు
స్తుతికూడిక :- ది.28-09-2023 గురువారం ప్రకాశంజిల్లా
" శింగరాయకొండ " బాలయోగి నగర్ ప్రార్థన మందిరము నందు జరుగును